క్లుప్తంగా

కాంగ్రెస్‌లో చేరిక



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట : మండలంలోని బోగారం ఎంపీటీసీ గోగు పద్మ–సత్తయ్యయాదవ్ దంపతులు బుధవారం ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో దుబ్బాక ఎంపీటీసీ మదూరి జ్యోతి రామచంద ర్‌రావు, జెల్ల వెంకటేశం పాల్గొన్నారు.

కాంగ్రెస్ మహిళా విభాగం మండల అధ్యక్షురాలిగా రేణుక

రాజాపేట : కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం మండల అధ్యక్షురాలిగా బేగంపేట గ్రామానికి చెందిన నాగారం రేణుక ఎన్నికైంది. బుధవారం ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, జిల్లా మహిళ అధ్యక్షురాలు నీల పద్మ వెంకటస్వామి, ఆ పార్టీ మండల అధ్యక్షుడు నెమిల మహేందర్ గౌడ్ నియామక పత్రం అందజేశారు.

ఆక్సీమీటర్ల బహూకరణ



ఆక్సీమీటర్లను అందజేస్తున్న హెచ్‌పీసీఎల్ ప్రతినిధులు

రామన్నపేట : రామన్నపేట ప్రభుత్వ ఆస్పత్రికి హెచ్‌పీసీఎల్ ఆధ్వర్యంలో బుధవారం రెండు ఆక్సీమీటర్లను బహూకరించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి సూపరింటెండెంట్ వీరన్న మాట్లాడుతూ హెచ్‌పీసీఎల్ అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పలువురు హెచ్‌పీసీఎల్ ప్రతినిధులు, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



తుర్కపల్లి : ఆర్థికసాయం అందజేస్తున్న మిత్రులు

తుర్కపల్లి : మండలంలోని తిర్మాలాపూర్ గ్రామానికి చెందిన పబ్బోజు చంద్రమౌళి చారి అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన మిత్రులు రూ. 40 వేలు సమకూర్చి బుధవారం బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వంగ నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్‌లు వంగ రాజిరెడ్డి, ఐనాల చైతన్యమహేందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ సముద్రాల వెంకటేశ్, వెంకటేశ్, దయకర్‌రెడ్డి, కనకరాజు, నాగారాజు, నర్సింహులు, లింగం, దుర్గయ్య, బాలక్రిష్ణ, క్రిష్ణ, రమేశ్, కిషన్, హుస్సేన్, వెంకటేశ్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని అంగడీ బజార్‌లోని ప్రాథమికోన్నత పాఠశాలలో 1999 –2002 వరకు చదువుకున్న కుర్రె వెంకన్న తల్లి కుర్రె రాధమ్మ ఇటీవల మృతి చెందింది. బుధవారం ఆ పాఠశాల పూర్వ విద్యార్థులు రూ.8400 సమకూర్చి బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో ముసలం వెంకన్న, కనుకు మత్స్యగిరి, పద్మశాలి సంఘం అధ్యక్షులు పోచం భిక్షపతి, పోచం కన్నయ్య పాల్గొన్నారు.

ఐడీకార్డుల జారీపై హర్షం

ఆత్మకూరు(ఎం): గ్రామ రెవెన్యూ సహాయకులకు (వీఆర్‌ఏ) ఉద్యోగ ఐడీకార్డులు ప్రభుత్వం జారీ చేయడం పట్ల పూర్వపు వీఆర్‌ఏల సంఘం జిల్లా కన్వీనర్ ముక్కెర్ల రవి బుధవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఐదు నెలలుగా వేతనాలు అందక వీఆర్‌ఏలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇబ్బందులు గుర్తించి ప్రభుత్వం ఐడీ కార్డులు జారీ చేయడం సంతోషంగా ఉందన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ధర్నా



మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న మున్సిపల్ కార్మికులు

ఆలేరు రూరల్ : మున్సిపాలిటీలో పని చేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట మున్సిపల్ కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కార్మికులు మాట్లాడుతూ గత రెండు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని వాపోయారు. పారిశుద్ధ్య కార్మికులకు ఇవ్వాల్సిన చీపుర్లు, బట్టలు, కొబ్బరి నూనె, తదితర వస్తువులు సంవత్సర కాలంగా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు మహేందర్, రవి, లక్ష్మి, స్వామి, సరిత, వెంకటేష్, జౌనిద్దీన్ పలువురు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి ఫూలే జయంతి



భువనగిరి : మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న శ్యాంసుందర్‌రావు



భూదాన్‌పోచంపల్లి : నివాళులర్పిస్తున్న బహుజన ప్రజాశక్తి నాయకులు



మోత్కూరు : జిల్లా ఉన్నత పాఠశాలలో..



చౌటుప్పల్ : నివాళులర్పిస్తున్న ఐద్వా నాయకురాళ్లు



యాదగిరిగుట్ట: సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

భువనగిరి : మహిళలు, విద్యార్థినులు సావిత్రిబాయి పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్‌రావు అన్నారు. బుధవారం స్థానిక బీజేపీ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి నర్ల నర్సింగ్‌రావు, ఉపాధ్యక్షుడు చందా మహేందర్ గుప్తా,మున్సిపల్‌ఫ్లోలీడర్ మాయ దశరథ, నాయకులు పిట్టల అశోక్, రత్నపురం బలరాం, జనగాం కవితినర్సింహ చారి, సుర్వి లావణ్య, వైజయంతి, పాదరాజు ఉమాశంకర్‌రావు, ఉడుత భాస్కర్, ఎంగిలి లక్ష్మణ్,మాధురి, మల్లిక తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..

పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ పాపిరెడ్డి, సుచిత్ర, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. స్థానిక శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో దళిత ఐక్య వేదిక ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, దళిత ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు బట్టు రాంచంద్రయ్య, నాయకులు శివలింగం, ఇటుకల దేవేందర్,మహేష్, మనోజ్ పాల్గొన్నారు.

రామన్నపేట : మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాల్లో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. కక్కిరేణిలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల ప్రధానాచార్యులు డాక్టర్ రహత్‌ఖానం, బుంగ సంజీవ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్లు వి.నర్సింహారావు, దొడ్డి అశోక్‌కుమార్, కనకసేన, గోపాల్‌రెడ్డి, యోగితాబాలి, భార్గవి, వేముల సైదులు, ఈదులకంటి శివకుమార్, నిమ్మనగోటి సైదులు, దుర్గమ్మ, పద్మ, అండాలు, లక్ష్మి, వసంత, దేవయాని, అనసూయ, సుభద్ర ధనమ్మ నర్సమ్మ, ఎల్లమ్మ పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : మండల కేంద్రంలోని సావిత్రిబాయి పూలే జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం, శ్రీరాములు పేరపు రాములు సుముద్రాల శ్రీనివాస్, బందెల సుబాష్, సముద్రాల శ్రీనివాస్, కటకం రాజు, కృష్ణ, రవి, మురళి, రామచంద్ర, సిద్దులు, పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: పట్టణంలో బీసీ సంఘాలు, రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక అమరవీరుల స్థూపం వద్ద సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు కాదూరి అచ్చయ్య, ఎరుకల హేమేందర్‌గౌడ్, గొట్టిపర్తి బాలరాజుగౌడ్, కల్లెపల్లి మహేందర్, నమిలే రాంచందర్, బొజ్జ సాంబేష్, పాండవుల ప్రకాష్, గుండ్లపల్లి లింగం పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండలంలోని మొరిపిరాల ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయురాలు వేనేపల్లి సుజాతను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు యాస పద్మారెడ్డి, ఉపాధ్యాయులు జూకంటి కరుణాకర్, ఎర్రబెల్లి నాగమల్లు, సురారం సత్యం పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఐద్వా ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు అవ్వారు రామేశ్వరి, ఐద్వా నాయకురాళ్లు జయమ్మ, శారద, యాదమ్మ, రేష్మ, హర్షియా, ఫర్హాత్ పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో..

ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బోయ రాములు ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో యాదయ్య, శ్యాం, అర్జున్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : సావిత్రిబాయి పూలే ఆశయసాధనకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ అన్నారు. బుధవారం సావిత్రిబాయి పూలే జయంతిని నవభారత్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోయ జాన్, కోయ ఉపేందర్, కోయ రాజు, పెద్దోళ్ల ప్రభాకర్, శేఖర్, జహంగీర్, కమలాకర్, యాదగిరి పాల్గొన్నారు.

వలిగొండ : మండలకేంద్రంలోని శాఖ గ్రంథాలయంలో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయిని యాదగిరి, మనోహర్, నానచర్ల రమేష్ , రామచందర్, శ్రీకాంత్ , బత్తిని నవీన్ కుమార్, పిట్టల ఆంజనేయులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి, బీజేపీ, ప్రజా భారతి సేవా సంస్థ, మోత్కూరు, పాటిమట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో బీసీ రిజర్వేషన్ సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్, ప్రధానోపాధ్యాయులు టి.అంజయ్య, బీజేపీ పట్టణ అధ్యక్షుడు పోచం సోమయ్య, నాయకులు కె.నాగార్జున్‌రెడ్డి, గౌరు శ్రీనివాస్, నర్సింహ రెడ్డి, సోమనర్సయ్య, తిరుమలేష్, మల్లేష్, అరవిందరాయుడు, గుమ్మడెల్లి వెంకన్న, మత్స్యగిరి, ఉప్పలయ్య, వెంకటేశ్వర్లు, హన్మంతు, రాంప్రసాద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూర్: మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాలలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలను బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జ్యోతి, నవనీత, గీత, సృజన, అరుణ, పూర్ణిమ, వీణా, గాయత్రి, రమాదేవి ఉన్నారు.

గుండాల : మండలంలోని పాచిల్ల గ్రామంలోని కస్తూరిబాగాంధీ బాలికల పాఠశాలలో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంటా రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో బహుజన ప్రజాశక్తి ఆధ్వర్యంలో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బహుజన ప్రజాశక్తి రాష్ట్ర అధ్యక్షుడు నల్ల లక్ష్మణ్, నాయకులు సోముల గణేశ్, ముసునూరి యాదగిరి, భారత భూషన్, వల్లమల యాదగిరి, కొయ్యడ నర్సింహ, కుక్క కుమార్, పెద్దల సుధాకర్, అంకం పాండు, సీత సత్యనారాయణ, రవి, దుర్వాసులు, చిల్వేరు బాలనర్సింహ, సంతోష్, శ్రీకాంత్, రమేశ్, రాజు, నగేశ్, జోగు శ్రీనివాస్, తండ రమేశ్, వెంకటేశ్, మధు, లింగయ్య, ప్రకాశ్ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండలంలోని మర్యాల జెడ్పీ హై స్కూల్‌లో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ నిర్మల జ్యోతి, ఉపాధ్యాయులు శ్రీనివాస చార్యులు, ముకీత్, సైదులు, ముబీన్, బాల సుబ్రహ్మణ్యం, చంద్రమౌళి, జహంగీర్, యామిని, విజయ లక్ష్మి, భవాని పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ భూములను కాపాడాలి



వక్ఫ్ భూమిని పరిశీలిస్తున్న జహంగీర్

భువనగిరిటౌన్ : పట్టణంలోని వర్ఫ్ భూములను కాపాడాలని ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండీ జహంగీర్ కోరారు. బుధవారం పట్టణంలోని భారత్ టాకీస్ ఎదుట ఉన్న 963 సర్వే నంబర్‌లో గల వక్ఫ్ భూమిని ఆవాజ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కోట్లాది రూపాయల విలువ గల వక్ఫ్ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ ఎంఏ ఇక్బాల్,ఎండీ లతీఫ్, ఎండీ పాషా, ముక్తార్ హుస్సేన్, ఎండీ యూసుఫ్, సయ్యద్ ఉమర్, ఎండీ అఫాన్, అబ్దుల్ హైదర్ తదితరులు పాల్గొన్నారు.

అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో బోధన చేయించాలి



పట్టణ ఇన్‌స్పెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న యువజన కాంగ్రెస్ నాయకులు

భువనగిరిటౌన్ : అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో విద్యాబోధన చేయించాలని కోరుతూ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం డీఈఓ నారాయణరెడ్డికి, పట్టణ ఇన్‌స్పెక్టర్ సుధీర్‌కృష్ణకు వేర్వేరుగా వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు మహ్మద్ అవైస్‌చిస్తీ మాట్లాడుతూ బ్రిలియంట్ గ్రామర్ స్కూల్ లో విద్యార్థినిపై ఉపాధ్యాయుడు అసభ్యకరమైన రీతిలో ప్రవర్తించిన సంఘటన ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లూరి రాజు, దాసరి మధు, నవీన్, వడిచర్ల శరత్, పట్నం ప్రణీత్, జంగిటి వరుణ్, బర్రె నరేందర్, క్రాంతి మహేందర్, ఉపేందర్, వెంకటేష్, ప్రమోద్, సందీప్, నరేష్, అఖిల్, సూరజ్, హరీష్ పాల్గొన్నారు.

కల్వర్టుపై గుంతలు పూడ్చివేత

రాజాపేట : మండలంలోని పొట్టిమర్రి కల్వర్టుపై ఏర్పడిన గుంతలను బుధవారం కాంగ్రెస్ నాయకులు పూడ్చి వేయించారు. కల్వర్టుపై తాత్కాలికంగా సీసీతో గుంతలు పూడ్చి వేయించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు ఇంజ నరేష్ కృతజ్ఞతలు తెలిపారు.

ఇంటింటికీ శ్రీరాముడి అక్షింతల పంపిణీ



చౌటుప్పల్ : అక్షింతల పంపిణీలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, నాయకులు



రాజాపేట : అక్షింతలను ఇంటింటికీ పంపిణీ చేస్తున్న రామభక్తులు



అడ్డగూడూరు : ఇంటింటికీ అక్షింతలు పంపిణీ చేస్తున్న మహిళలు

చౌటుప్పల్ : అయోధ్య నుంచి వచ్చిన శ్రీరాముడి అక్షింతల కలశాలకు మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ ఇంద్రపాల ముత్యాలమ్మ దేవాలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు ఆధ్వర్యంలో ఇంటింటికీ అక్షింతలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఆలె నాగరాజు, ఉబ్బు వరమ్మవెంకటయ్య, అంతటి విజయలక్ష్మీబాలరాజు, పోలోజు వనజఅనిల్‌కుమార్, ఆలె చిరంజీవి, బత్తుల జనార్ధన్, రావుల స్వామి, శామకూర యాదయ్య, ముమ్మడి శివకుమార్, సిలివేరు నర్సింహ, కొండూరు వెంకటయ్య, కేతరాజు అచ్చయ్య, బాలగోని వెంకటేశం, బత్తుల లింగస్వామి,పోలోజు మాధవాచారి పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల కేంద్రంలో బుధవారం అయోధ్య శ్రీరాముడి అక్షింతలను ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సోమిరెడ్డి మాదవరెడ్డి, దాసరి వీరలక్ష్మి, బోళ్ల భూమమ్మ, అనిత పూషమ్మ, రేణుక రాములమ్మ, అండాలు పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని చల్లూరు గ్రామంలో బుధవారం అయోధ్య శ్రీరాముడి అక్షింతల ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ముఖ్య శిక్షక్ ఘనపురం నితిన్, మహేశ్వరం చంద్రశేఖర్, తమ్మలి విజయ్, శ్రీనివాస్, మాజీ సర్పంచ్ వంచ స్నేహలతారెడ్డి, ఉప సర్పంచ్ బింగి శ్రీనివాస్, రాములు, గణేష్, సుధాకర్, ఆంజనేయులు, స్వామి, ఈశ్వరయ్య, ప్రదీప్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

న్యూ ఇయర్ క్యాలెండర్లు, డైరీల ఆవిష్కరణ



రామన్నపేట: క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న టీఎస్ యూటీఎఫ్ నాయకులు



వలిగొండ : క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

రామన్నపేట : మండలకేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయ ఆవరణలో టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కంచి రవికుమార్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, సిలువేరు అనిల్‌కుమార్, జనపాల చిన్ననర్సింహ, మట్టారెడ్డి, కట్ట కృష్ణ పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను బుధవారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చీకటిమల్ల వెంకటేశ్వర్లు, బచ్చు శ్రీనివాస్, గౌరిశెట్టి అశోక్, బాదం పాండు, డోగిపర్తి సంతోష్, చీకటిమల్ల లక్ష్మీనర్సయ్య, శ్రీనివాస్, సంతోష్ బెలిద లవకుమార్, గజ్జెల శ్రీధర్ ,చీకటిమల్ల హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌ల పదవీ కాలం పొడిగించాలని వినతి



మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న సర్పంచ్‌లు

చౌటుప్పల్ : సర్పంచ్‌ల పదవీ కాలం పొడిగించాలని కోరుతూ తెలంగాణ సర్పంచ్‌ల సంఘం ప్రతినిధులు బుధవారం రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడిని హైదరాబాద్‌లోని సెక్రెటరియేట్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య, ప్రధానకార్యదర్శి కొలను శ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్షుడు మునగాల ప్రభాకర్‌రెడ్డి, గుర్రం కొండల్, కవిత, గణేష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఆరు గ్యారంటీలు అందిస్తాం



రాజాపేట : రేణికుంటలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



మోత్కూరు : దరఖాస్తులను పరిశీలిస్తున్న కలెక్టర్

యాదగిరిగుట్ట : రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హులందరికీ ఆరుగ్యారంటీ స్కీంలు అందిస్తామని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. యాదగిరిగుట్ట మున్సిపాలిటీలోని 12వ వార్డులో బుధవారం నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ నాగలక్ష్మీ, మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధా, వైస్ చైర్మన్ మేడబోయిన కాటం రాజు, కౌన్సిలర్ బబ్బూరి మౌనిక, కమిషనర్ అజయ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలు అమలు చేయడమే లక్ష్యం

రాజాపేట : ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం మండలంలోని పాముకుంట, పారుపల్లి, రేణికుంట గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి, ప్రత్యేక అధికారి పద్మావతి, తహసీల్దార్ దామోదర్, ఎంపీపీ బాలమణి, జెడ్పీటీసీ గోపాల్ గౌడ్, సర్పంచ్ బూర్గ భాగ్యమ్మ, ఎంపీటీసీ మౌనిక, ఉప సర్పంచ్ శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీల అమలుకే 'ప్రజా పాలన'

తుర్కపల్లి: ఆరు గ్యారంటీల అమలుకే ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం మండలంలోని గంధమల్ల, వీరారెడ్డిపల్లి గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ క్రిష్టారెడ్డి, ప్రత్యేక అధికారి శ్యాంసుదర్, తహసీల్దార్ దేశ్యానాయక్, జక్కుల శ్రీవాణివెంకటేశ్, ఎంపీటీసీ కానుంగంటి శ్రీనివాస్‌యాదవ్, మోహన్‌బాబు నాయక్, చాడ భాస్కర్‌రెడ్డి, భాస్కర్‌నాయక్, కొమ్మిరిశెట్టి నర్సింహులు, నిఖిల్‌గౌడ్, బొత్తరాములు, ఎల్లేశ్, మాజీ సర్పంచ్ వెంకటేశ్, రమేశ్, వెంకటేశ్‌గౌడ్, వినోద్‌నాయక్ పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : ప్రతి గడపకు ఆరు గ్యారంటీ స్కీంలు అందజేసేందుకే ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం మండలంలోని శారాజీపేట గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండ పద్మపర్వతాలు, కంతి మహేందర్, సురేష్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

దరఖాస్తులను జాగ్రత్తగా భద్రపరచాలి

మోత్కూరు : ప్రజా పాలన దరఖాస్తులను జాగ్రత్తగా భద్రపరచాలని కలెక్టర్ హన్మంతు కె. జెండగే అధికారులను ఆదేశించారు. మున్సిపల్ పరిధిలోని 7వ వార్డు పరిధిలో పద్మశాలి కాలనీలో నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమాన్ని బుధవారం ఆయన పరిశీలించారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్, మేనేజర్ ప్రభాకర్, సిబ్బంది ఉన్నారు. మండలంలోని పాలడుగు గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ పి.యాదయ్య, ఎంపీడీఓ పోరెడ్డి మనోహర్ రెడ్డి, తహసీల్దార్ డి.రాంప్రసాద్, సర్పంచ్ మర్రిపల్లి యాదయ్య, ఎంపీటీసీ లక్ష్మ ణాచారి, ఉప సర్పంచ్ భగవంత్ పాల్గొన్నారు.

భువనగిరి : పట్టణంలోని 1, 5,8, 28వ వార్డుల్లో బుధవారం ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా వార్డుల్లో జరిగిన కార్యక్రమాల్లో ఆర్డీఓ అమరేందర్, మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, కమిషనర్ నాగిరెడ్డి, కౌన్సిలర్లు ఏవీ కిరణ్‌కుమార్,స్వామి, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : మండలంలోని హన్మపురం, బస్వాపురం, ముత్తిరెడ్డి గూడెం, గంగసానిపల్లి గ్రామాల్లో బుధవారం ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో భువనగిరి ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, జెడ్పీటీసీ సుబ్బూరు బీరు మల్లయ్య, వైస్ ఎంపీపీ ఏనుగు సంజీవ రెడ్డి, సర్పంచులు కస్తూరి మంజుల, మాకొలు సత్యం, ఎలిమినేటి కష్టారెడ్డి, ఎంపీటీసీ రాంపల్లి కృష్ణ, జెడ్పీ డిప్యూటీ సీఈఓ శ్రీనివాస్ రావు, ఎంపీడీఓ నరేందర్ రెడ్డి, తహసీల్దార్ అంజిరెడ్డి, ఎంపీఓ అనురాధ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండలంలోని , కూరెళ్ల, రహీంఖాన్‌పేటలో బుధవారం ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రాజారామ్, ఎంపీడీఓ ఎండీ నిరంజన్, డిప్యూటీ తహసీల్దార్ షఫీయోద్దీన్, సర్పంచ్‌లు జన్నాయికోడె నగేష్, భాషబోయిన ఉప్పలయ్య యాదవ్, దుంప వెంకటమ్మ, వైస్ ఎంపీపీ బాషబోయిన పద్మ, ఎంపీటీసీలు యాస కవిత, దుంప వెంకటేష్, ఉప సర్పంచ్‌లు యాస నవ్య, పరమేష్, కొమ్ము నరేష్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని కప్రాపల్లి, పెద్ద రావులపల్లి, పెద్దగూడెం గ్రామాలలో బుధవారం ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను డీఆర్‌డీఓ నాగిరెడ్డి పరిశీలించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి, చేనేత, జౌళిశాఖ ఏడీ విద్యాసాగర్, తహసీల్దార్ వీరాబాయి, ఎంపీడీఓ బాలశంకర్, ఎంఆర్‌ఐ వెంకట్‌రెడ్డి, ఏఈ వెంకటేశ్వర్లు, సర్పంచ్‌లు గోడల్ల ప్రభాకర్, మట్ట బాలమణిసుదర్శన్, మన్నె పద్మారెడ్డి, మక్తాల గోవర్ధన్, పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మండలంలోని పంతంగి, కొయ్యలగూడెం గ్రామాల్లో బుధవారం ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ హరికృష్ణ, ఎంపీడీఓ సందీప్‌కుమార్, వైస్ ఎంపీపీ భద్రయ్య, సర్పంచ్ బాతరాజు సత్యం , ఎంపీటీసీలు బోయ ఇందిరసంజీవ, జెల్ల ఈశ్వరమ్మ, ఏఓ నాగరాజు, ఉపసర్పంచ్ బోయ లింగస్వామి, రమాదేవి పాల్గొన్నారు. మున్సి పాలిటీ పరిధిలోని 12, 13వ వార్డుల్లో బుధవారం ప్రజా పాలన నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, కమిషనర్ భాస్కర్‌రెడ్డి, కౌన్సి లర్లు శిరీష, సుల్తాన్ రాజు పాల్గొన్నారు.

రామన్నపేట : మండంలోని కక్కిరేణి, ఎన్నారం, నీర్నెముల, శోభనాద్రిపురం గ్రామాల్లో బుధవారం ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. నీర్నెముల గ్రామంలో జరిగిన ప్రజా పాలన కార్యక్రమాన్ని మండల నోడల్‌అధికారి రమణి పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీ, జెడ్పీటీసీ పున్న లక్ష్మి, వైస్‌ఎంపీపీ నాగటి ఉపేందర్, తహసీల్దార్ సి.లాల్‌బహదూర్, ఎంపీడీఓ జి.జలేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు పిట్ట క్రిష్టారెడ్డి, ముత్యాల సుజాత, మహేందర్‌రెడ్డి, పుష్ప పాల్గొన్నారు.

సంస్థాన్‌నారాయణపురం: మండలంలోని కొర్రతండా, డాకుతండా, జనగాం, వావిళ్లపల్లి గ్రామాల్లో బుధవారం ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారులు జైపాల్‌రెడ్డి, మాన్యానాయక్, తహసీల్దార్ కృష్ణ, ఎంపీడీఓ రాములు తదితరులు పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని వస్తాకొండూర్, బండ కొత్తపల్లి గ్రామాల్లో బుధవారం ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జలకుమారీ, ప్రత్యేక అధికారి బి.వెంకటేశ్వరరావు, ఎంపీడీఓ .శ్రీనివాసులు, పిట్టల హేమలత, గోపాల్‌దాస్ భిక్షమమ్మ, మహేశ్వరం మహేందర్‌రెడ్డి, ఎంపీఓ జనార్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

మోటకొండూర్: మండలంలోని చాడ, అమ్మనబోలు గ్రామాల్లో బుధవారం ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శాంతిలాల్, ఎంపీడీఓ వీరస్వామి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సంజీవరెడ్డి, సర్పంచ్‌లు మల్గ ఎట్టమ్మ, సిరిపురం నర్మద పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని ఎం. తుర్కపల్లి, గొల్లపల్లి, ఆరూర్, నెమిలకాల్వ గ్రామాల్లో బుధవారం ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారుద. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ వాకిటి పద్మ అనంతరెడ్డి, సర్పంచ్‌లు గూడూరు శివకాంత్ రెడ్డి, చిట్టెడి జయమ్మ జనార్దన్ రెడ్డి, గూడూరు శ్రీధర్ రెడ్డి, తుమ్మల పద్మావతి, భిక్షపతి, బెలిద సునీతా నాగేశ్వర్, తుమ్మల వెంకట్ రెడ్డి, పసల జ్యోతి విజయానంద్, శేఖర్ రెడ్డి, ఎంపీడీఓ గీతా రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట ,మండల పరిధిలోని డి.రేపాక , కంచనపల్లి గ్రామాల్లో బుధవారం ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ చంద్రమౌళి, తహసీల్దార్ శేషగిరిరావు, డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ,పంచాయితీ కార్యదర్శిలు కృష్ణ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండలంలోని కంచల్ తండా, పెద్ద పర్వతాపూర్, రంగాపూర్, తిమ్మాపూర్ గ్రామాల్లో బుధవారం ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా గ్రాండ్ వాటర్ డీడీ, మండల నోడల్ అధికారి జ్యోతి కుమార్, ఎంపీడీఓ సరిత, తహసీల్దార్ శ్రీనివాస రావు, ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని దాతర్‌పల్లి, రాళ్లజనగాం, జంగంపల్లి, లప్పానాయక్ తండా గ్రామాల్లో బుధవారం ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ తోటకూరి అనురాధ, ఎంపీపీ చీర శ్రీశైలం, ఎంపీడీఓ ప్రభాకర్ రెడ్డి, ఎంపీఓ చంద్రశేఖర్, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, సర్పంచ్ ధీరావత్ బుజ్జి పాల్గొన్నారు.